మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

కేటీఆర్ ద్వారానే రాష్ట్రంలో ఐటీ అభివృద్ధి

ఎన్నికల్లో గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తా

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

ఖమ్మం, అక్టోబర్ 19: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ప్రకాష్ బత్తినేని ఆధ్వర్యంలో గురువారం రాత్రి సోవరిన్ ఐటీ సొల్యూషన్స్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి మాట్లాడారు. జిల్లా యువతకు ఖమ్మంలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇక్కడ ఐటీ సొల్యూషన్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన సోవరిన్ సొల్యూషన్స్ కంపెనీకి ముందుగా అభినందనలు తెలిపారు. సోవరిన్ సొల్యూషన్స్ అధినేత బత్తినేని ప్రకాష్ వాళ్ల నాన్న మా కుటుంబ సభ్యులన్నారు. శ్రీరామ్ హిల్స్‌లో 30 మందితో చిన్న ఐటీ సొల్యూషన్స్‌గా ప్రారంభమై నేడు ఉన్నత స్థానానికి ఎదిగిందన్నారు. ఖమ్మంలో ఐటీ హబ్ కట్టిన తర్వాత కరీంనగర్‌తోపాటు ఇతర జిల్లాల్లో ఐటీ హబ్‌లు నిర్మించారని, మనలను ఆదర్శంగా తీసుకునే స్థాయికి ఖమ్మం ఎదిగిందన్నారు. బత్తినేని వారు సొంత నిధులతో ఈ ఐటీ సొల్యూషన్స్ భవనం నిర్మించారని, ఇంత పెద్ద ఐటీ సొల్యూషన్స్ నిర్మించడం సంతోషకరమని అన్నారు. 75 సంవత్సరాల్లో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. ఖమ్మం నగరాన్ని ఎవరు అభివృద్ధి చేస్తారు.. ఎవరి చేతిలో ఖమ్మం ముందుకెళ్తుంది అనుకుంటున్నారో వారికి మీ మద్దతు ఇవ్వాలని, మీకు, మీ కుటుంబ సభ్యులకు చెప్పండి.. అజయ్ అన్నకు మద్దతుగా నిలిచి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి అజయ్‌కుమార్

మంత్రిగా నేను సుమారు 5 వేల మందికి ఉచిత లైసెన్సులు అందించానని, నవంబర్ 30వ తేదీ మర్చిపోకుండా ఓటు వేసి గెలిపించాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు వేసి ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం టెక్నాలజీలో వస్తున్న మార్పులు, నూతన ఆవిష్కరణలు అంశాలపై చర్చించారు. వారి వెంట మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ఉన్నారు.

### ప్రజల అభివృద్ధి, సంక్షేమం నా బాధ్యత : మంత్రి అజయ్

ఇక్కడ ప్రజల అభివృద్ధి, సంక్షేమం నా బాధ్యత అని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఖమ్మం కార్పొరేషన్‌లోని 24వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని, చెప్పింది చేసి చూపించిన ప్రభుత్వమని అన్నారు. ఇక్కడ ఒక కార్పొరేటర్ కేవలం తమ స్వార్థం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లడం జరిగింది.. పోతే పోనీ.. పోయింది వ్యక్తి మాత్రమే.. పార్టీ నాయకులు, కార్యకర్తలు మనతోనే ఉన్నారని వెల్లడించారు. ప్రజలకు అన్నీ తెలుసని, ప్రజలు ఎవరితో ఉండాలి.. ఎవరు అభివృద్ధి చేస్తారు.. ఇప్పటి వరకు ఎవరు అభివృద్ధి చేశారో అన్నీ తెలుసని వ్యాఖ్యానించారు. 9 ఏళ్లలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికి కల్యాణలక్ష్మి, షాదీ ముభారక్ పథకాన్ని ప్రతి ఇంటికి తీసుకొచ్చి ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ప్రతి పేద కుటుంబానికి ఒక్కో వ్యక్తికి ఆరు కేజీల సన్న బియ్యం, కేసీఅర్ బీమా రూ.5 లక్షలు, ఆరోగ్య రక్ష పథకం రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచుతామని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి పథకం, ప్రతి పేదవాడికి విద్య, వైద్యం అందిస్తున్న ప్రభుత్వం కేసీఅర్ ప్రభుత్వమే అని అన్నారు. సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంటికి అందించే బాధ్యత నాదేనని, మళ్లీ నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ నాయకుడు రెహమాన్ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్లు మక్బూల్, దాదే అమృతమ్మ, నాయకుడు పిల్లి విజయ్‌పాల్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సూరపనేని శేషగిరి బాబు, యూత్ అధ్యక్షుడు పేశెట్టి మనోహర్, మైనార్టీ నాయకుడు తాజ్‌ఉద్దీన్, యూత్ సెక్రటరీ అనిల్, యూత్ వైస్ ప్రెసిడెంట్ అస్లాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కడారి వెంకన్న, ఎస్సీ సెల్ సెక్రెటరీ చందు, నాయీ బ్రాహ్మణ సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీ గాద శీను, డివిజన్ బీసీ సెల్ సెక్రెటరీ రేగళ్ల నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్ష, కార్యదర్శులు రామలక్ష్మి, నాగలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కవిత, మైనార్టీ సెక్రటరీ అమీర్ పాషా తదితరులు ఉన్నారు.

### ఇంటింటి ప్రచారంలో వసంతలక్ష్మి

ఖమ్మం నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, పువ్వాడ అజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి వసంతలక్ష్మి గురువారం నగరంలోని 53వ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి మంత్రి చేసిన అభివృద్ధిని వివరించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఖమ్మంలో అభివృద్ధి పరుగులు పెట్టించారని, మరింత అభివృద్ధి జరగాలంటే అజయ్‌కుమార్‌ను మరోసారి గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మహిళా విభాగం నాయకులు షకీనా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరలేదు.. బీఆర్‌ఎస్‌లోనే ఉన్నాం..

అజయ్ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం..

మాజీ కార్పొరేటర్ లక్ష్మీ సుజాత దంపతులు

మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

ఖమ్మం, అక్టోబర్ 19: కాంగ్రెస్ నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు మా ప్రమేయం లేకుండా బలవంతంగా కాంగ్రెస్ కండువా కప్పి ఫొటోలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం హేయమైన చర్య అని మాజీ కార్పొరేటర్ ఉట్కూరి లక్ష్మీసుజాత దంపతులు ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలోని ఖానాపురంలో జరిగిన సమావేశం వద్దకు వారు వచ్చి మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్‌ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. ఆ రోజు సాయంత్రం మా అనుమతి లేకుండా ఇంట్లోకి వచ్చి తమ వెంట తెచ్చుకున్న కండువాలు మెడలో వేసి ఫొటోలు తీయడం సిగ్గు చేటన్నారు. కనీసం మా అనుమతి కూడా అడగకుండా దౌర్జన్యంగా పార్టీలోకి బలవంతంగా ఎందుకు తీసుకోవడం అని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పార్టీలోనే కొనసాగుతున్నామని స్పష్టంగా చెప్పినప్పటికీ బలవంతం చేర్చుకోవడం పెద్ద మనిషి హోదాలో ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఇలా చేయడం పద్ధతి కాదని హితవు పలికారు. మేము బీఆర్‌ఎస్ పార్టీలో గౌరవంగా కొనసాగుతున్నామని, రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని, ఇక ముందు కూడా చేస్తామని స్పష్టం చేశారు. దయచేసి తప్పుడు ధోరణిలో మా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇలాంటి బలవంతపు చేరికలు చేయొద్దు అని అన్నారు. పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పని చేసి గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.


గులాబీ కండువాలు కప్పుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

# బీఆర్‌ఎస్‌లో చేరిన 50 కుటుంబాలు

కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి అజయ్‌కుమార్

ఖమ్మం, అక్టోబర్ 19: ఖమ్మం నగరం ముస్లిం మైనార్టీ దూదేకుల వృత్తి సంక్షేమం సంఘం నగర అధ్యక్షుడు షేక్ ఉస్మాన్ అధ్వర్యంలో 21వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. గురువారం రాత్రి నగరంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి మంత్రి అజయ్‌కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో షేక్ .సైదులు షేక్ సజ్జు, షేక్ రేష్మా, షేక్ సయ్యద్, షేక్ సోన్దు, సైదాన్, సల్మా, సైదాబీ, మల్సూర్ భీ, బాబీ, ఆఫ్రీన్, సుభాన్, నూర్జహాన్, ఫాయజ్, ఆఫ్రోజ్, ప్రణయ్, అభినయ, వెంకటేశ్, అక్రం, సలీమ, మున్నా, కాలీషా, నజ్రీన్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం అనేక పనులు చేసిందని గుర్తు చేశారు. ముఖ్యంగా మైనార్టీ బంధు ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవడానికి రూ.లక్ష రుణం కాకుండా తిరిగి చెల్లించకుండా గ్రాంట్‌ను అందిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లిం కుటుంబాలందరికీ ఈ పథకాన్ని అందించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. డ్రైవర్ కమ్ ఓనర్ పథకం ద్వారా కార్లు అందించి యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని, ఇది నిరంతర ప్రక్రియ అని, ఇలా కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఇంట్లో మహిళల కోసం కుట్టు మిషన్ నేర్చుకున్న వారికి ఉచితంగా ఇటీవల 400 కుట్టు మెషిన్లు పంపిణి చేశామని, అవసరం అయిన మేరకు అందిస్తామని, మన ప్రభుత్వం వచ్చాకా అన్ని పథకాలు యధాతథంగా కొనసాగుతాయని వివరించారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు కూడా ఇలాంటి ఆలోచన చేశారా చెప్పాలన్నారు. పేద ముస్లిం సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే వాడుకుని వదిలేసే ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ప్రభుత్వం ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్‌ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, ప్రచార కార్యదర్శి షకీన, కార్పొరేటర్ మక్బూల్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తాజ్ ఉద్దీన్, ఫాయాజ్, సలీం, సిటీ లైబ్రరీ చైర్మన్ ఆశ్రిఫ్, షంశుద్దీన్, నజిముద్దీన్, సిద్దా సాహెబ్, అబ్బాస్ తదితరులు ఉన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

## దాసాంజనేయ ఆలయంలో అన్నదానం

ఖమ్మం, అక్టోబర్ 19: ఖమ్మం నగరంలోని చెరువు బజార్ నందు ఉన్న దాసాంజనేయ స్వామి వారి టెంపుల్ ప్రాగణంలో జై దుర్గామాత కమిటీ (ఉత్తరప్రదేశ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చెసిన అన్నదాన కార్యక్రమాన్ని 41 వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ప్రారంభించారు. కమిటీ సభ్యులు శివకుమార్, సజన్ యాదవ్, రామ్ పాశవాన్, కుమార్, పటేసారి, మేబులాల్, నాయకులు రేగళ్ల కొండల్, వేమన్, నాగరాణి, రాణి, రాము పాల్గొన్నారు.

## పలు డివిజన్లలో బతుకమ్మ ఉత్సవాలు

రఘునాథపాలెం, అక్టోబర్ 19: బతుకమ్మ ఉత్సవాలల్లో భాగంగా ఆరో రోజు అలిగిన బతుకమ్మ కాగా, ఈ రోజు కూడా పలు చోట్ల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. 'శ్రీలక్ష్మి నీ మహిహలు.. గౌరమ్మా.. ఇద్దరక్క జెండ్లెళ్లను ఉయ్యాలో... ఒక్కూరిచ్చింద్రు ఉయ్యాలో... అంటూ బతుకమ్మ ఆటపాటలతో సంబురాలు జరిగాయి. ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో ఆయా కార్పొరేటర్ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రోటరీనగర్‌లోని రాజరాజేశ్వరి ఆలయంలో బీఆర్‌ఎస్ మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బానోతు ప్రమీల, బండ్ల రుక్మిణి, కొత్త మమత, సునీత, రజిని, మాణిక్యమ్మ, మణి తదితరులు పాల్గొన్నారు.


శ్రీనగర్ రెజోనెన్స్ స్కూల్ ఆధ్వర్యంలో..

## దేవీ మండపాల్లో ప్రత్యేక పూజలు


కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

రఘునాథపాలెం, అక్టోబర్ 19: దేవీ శరన్నరవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చలువ పందిళ్లలో కొలువుదీరిన అమ్మవారికి ఉత్సవ కమిటీలు గురువారం పూజలు నిర్వహించాయి. పాండురంగాపురంలోని రామలింగేశ్వర ఆలయంలో అమ్మవారు శ్రీమహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ నిర్మాణదాత వంకాల రాధాకృష్ణ–కళావతి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, ఉపాధ్యక్షుడు మాధవరావు, కోశాధికారి శ్రీను, సహాయ కార్యదర్శి గోపి, ముక్కపాటి శ్రీను, గోపి, సురేశ్, ఉపేంద్రాచారి, వీరన్న, నర్సింహారావు, కృష్ణారెడ్డి, తిరుపతిరావు, యం శ్రీను, లింగయ్య, రాంబాబు, హతీరాం, జీ శ్రీను, ఏ శ్రీను పాల్గొన్నారు.